మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310
పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 68 బుధవారం 13 - 08 - 2025 పేజీలు: 8 వెల: 4

## బీసీల మహాధర్నాకు మద్దతు ఇవ్వండి



3లో..



## రద్దీ నిర్వహణ, మర్యాదపూర్వక ప్రవర్తన
# భద్రత ముఖ్యం

- స్త్రీ శక్తి పథకంపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు
- ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలి
- ఆటో డ్రైవర్లకు సాయంపై సమగ్ర అధ్యయనం జరగాల్సి ఉంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మన గళం, అమరావతి : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో మరో పథకం అమలకు చంద్రబాబు సారథ్యంలోని కూటమి సర్కార్ శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా 'స్త్రీ శక్తి' పథకంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాజధాని అమరావతిలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పథకం అమలు కానున్న నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. రద్దీ నిర్వహణ, మర్యాదపూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యమని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. అలాగే మహిళలకు ఉచిత ప్రయాణం కారణంగా.. ఆటో డ్రైవర్లకు సాయంపై సమగ్ర అధ్యయనం జరగాల్సి ఉందన్నారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశించారు.

2024, మే, జూన్ మాసాల్లో జరిగిన ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ఓటరు కూటమి పార్టీకి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యం లోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన పలు హామీలను ఈ కూటమి సర్కార్ ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తోంది. ఇప్పటికే పలు హామీలను అమలు చేసింది. తాజాగా అంటే.. ఆగస్ట్ 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని కల్పించనుంది. ఈ పథకానికి స్త్రీ శక్తి పేరు పెట్టారు. ఈ పథకాన్ని సీఎం 2 లో..



## గుజరాత్ లోని రిలయన్స్ రిఫైనరీని
# టార్గెట్ చేస్తాం

- రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామన్న పాక్ ఆర్మీ చీఫ్
- అమెరికా పర్యటనలో జనరల్ అసీమ్ మునీర్ వివాదాస్పద వ్యాఖ్యలు

మన గళం, ఇంటర్నెట్ డెస్క్: పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసీమ్ మునీర్ తన అమెరికా పర్యటనలో భారత్‌పై తీవ్రమైన వ్యాఖ్యలు చేస్తూ కవ్వింపులకు పాల్పడుతున్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్ లో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) రిఫైనరీని లక్ష్యంగా చేసుకుంటామని బెదిరించారు. ఈ రిఫైనరీ ప్రపంచంలోనే అతిపెద్ద సింగిల్-సైట్ రిఫైనింగ్ కాంప్లెక్స్‌గా గుర్తింపు పొందింది. అమెరికాలోని 2 లో..

## మూగజీవాలైన కుక్కలు
# పెద్ద సమస్య కాదు




మన గళం, న్యూఢిల్లీ : ఢిల్లీ వీధుల్లో కుక్కలు కనిపించరాదని సుప్రీంకోర్టు సోమవారం ఢిల్లీ ప్రభుత్వ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. వీధి కుక్కలన్నింటినీ సాధ్యమైనంత త్వరితంగా స్టెరిలైజ్ చేసి షెల్టర్లకు తరలించాలని సుప్రీం కోర్టు ఢిల్లీ-ఎన్‌సీఆర్ అధికారులను ఆదేశించింది. 2 లో..

# ఆపరేషన్ వికటించి గర్భిణి మృతి

- కర్నూలు ప్రైవేట్ హాస్పిటల్‌లో ఘటన - ఠాగూర్ సినిమాను తలపించిన వైనం
- డాక్టర్ నిర్లక్ష్యమని బంధువుల ఆందోళన



మనగళం, కర్నూలు క్రైం : ఆపరేషన్ వికటించి ఓ గర్భిణి మృతి చెందింది. జిల్లా కేంద్రం కర్నూలులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో ఈ ఘటన జరిగింది. ఊపిరితిత్తులలో నీరు చేరినందున ట్రీట్మెంట్ చేస్తున్నామని దాదాపు నాలుగు గంటలు హడావిడి చేసి చివరకి ఠాగూర్ సినిమాను తలపించేలా... సారీ మేము



చాలా ప్రయత్నించాం... మీ భార్య చనిపోయిందంటూ సిబ్బంది దీనంగా చెప్పారు. దీంతో మృతురాలు బంధువులు ఆందోళన చేపట్టారు. వైద్యురాలి నిర్లక్ష్యం మూలంగానే నా భార్య మృతి చెందిందని భర్త కన్నీరుమున్నీరయ్యాడు. యథావిధిగా పోలీసులు రంగప్రవేశం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూలు పాతపేటకు చెందిన గర్భిణి నజియా (22)ను ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చేర్పించారు. నార్మల్ డెలవరీ అవుతుందని నజియా భర్త సమీర్ కు వైద్యురాలు భరోసా ఇచ్చారు కూడా. ఉదయం వరకు నార్మల్ డెలివరీ 2 లో..



## ఒంగోలు పీఎస్‌లో విచారణకు
# హాజరైన ఆర్జీవీ

- ఆర్జీవీని ప్రశ్నిస్తున్న ఒంగోలు గ్రామీణ సీఐ శ్రీకాంత్‌బాబు

మన గళం, చంద్రబాబు, పవన్, లోకేశ్ ఫొటోల మార్ఫింగ్ కేసులో ఒంగోలు పోలీస్‌స్టేషన్‌లో దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ సీఐ శ్రీకాంత్ బాబు అతణ్ని ప్రశ్నిస్తున్నారు. విచారణలో భాగంగా ఆర్జీవీ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం 2 లో..



## తిక్కరేగిందంటే బ్రహ్మోస్
# వర్షం కురిపిస్తాం

బిలావల్‌కు మిథున్ చక్రవర్తి వార్నింగ్

మన గళం డెస్క్ : భారత్‌తో యుద్ధం రావొచ్చంటూ పిచ్చి ప్రేలాపనలు చేసిన పాక్ నేత బిలావల్ భుట్టోపై బీజేపీ నేత మిథున్ చక్రవర్తి మండిపడ్డారు. తిక్కరేగిందంటే మిసైళ్ల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు. 'ఇలాంటి 2 లో..



# వ్యర్థాల శుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం

మన గళం, నెల్లూరు: సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీ ప్రభుత్వం అభివృద్ధి బాటలో పరుగులు పెడుతుంది. ఈ మేరకు ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాల నిలువలపై దృష్టి సారించింది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యర్థాల శుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ప్రతి గ్రామంలో ఫేకల్ స్లడ్జ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. 77 ఖీూ ప్లాంట్ల నిర్మాణానికి 2 లో..

## తీవ్ర ఉద్రిక్తతల నడుమ ముగిసిన
# జడ్పీటీసీ పోలింగ్

రెండు నియోజకవర్గాల్లోనూ టీడీపీ, వైసీపీ మధ్య హోరాహోరీ పోరు

మన గళం, పులివెందుల : వైఎస్సార్ కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాలకు మంగళవారం జరిగిన ఉప ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. పులివె ందుల, ఒంటిమిట్ట మండలాల్లో సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసింది. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో నిలబడి ఉన్న ఓటర్లకు అధికారులు ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. పులివెందులలో 15 పోలింగ్ కేంద్రాలు, ఒంటిమిట్టలో 30 పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్ నిర్వహించారు. మధ్యాహ్నం 3 గంటల సమయానికే పులివెందులలో 71.36



2 లో..

## అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై
# కేంద్రం కీలక ప్రకటన



మన గళం, న్యూఢిల్లీ : అమెరికా కొన్ని భారతీయ ఉత్పత్తులపై కొత్తగా సుంకాలు విధించినప్పటికీ, ఆ దేశంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు కొనసాగుతున్నాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్యం, పెట్టుబడులను పెంచడమే లక్ష్యంగా వాషింగ్టన్‌తో సంప్రదింపులు జరుపుతున్నా 2 లో..

## గుజరాత్ లోని రిలయన్స్ రిఫైనరీని టార్గెట్ చేస్తాం

ఫ్లోరిడాలో జరిగిన ఒక విందు సమావేశంలో, మునీర్ ఆర్ఐఎల్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ చిత్రంతో పాటు ఖురాన్ శ్లోకాన్ని ప్రస్తావిస్తూ ఒక సోషల్ మీడియా పోస్ట్‌ను ప్రస్తావించారు. అంతేకాదు, భారత్ కు అణు హెచ్చరికలు కూడా చేశారు. అమెరికా నేలపై నుంచి మునీర్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈ వ్యాఖ్యలు పాకిస్థాన్ యొక్క యుద్ధోన్మాద వైఖరిని స్పష్టంగా చూపిస్తున్నాయని భారత్ అభిప్రాయపడింది. కాగా, మునీర్ న్యూక్లియర్ వార్నింగ్ నేపథ్యంలో... భారత్, పాకిస్థాన్ దేశాల సైనిక, అణు సామర్థ్యంపై చర్చ మొదలైంది.

**– సైనిక బలం: భారత్ ఆధిపత్యం**

ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ ప్రకారం, భారత్ సైనిక బలం పాకిస్థాన్ కంటే చాలా ఎక్కువ. భారత్‌లో సుమారు 14 లక్షల మంది సక్రియ సైనిక సిబ్బంది ఉన్నారు, వీరిలో 12.3 లక్షలు ఆర్మీ, 75,500 నౌకాదళం, 1,49,900 వైమానిక దళం, మరియు 13,350 కోస్ట్ గార్డ్‌లో ఉన్నారు. దీనికి విరుద్ధంగా, పాకిస్థాన్‌లో 7 లక్షల కంటే తక్కువ సైనిక సిబ్బంది ఉన్నారు. 5,60,000 మంది ఆర్మీ, 70,000 మంది వైమానిక దళం, మరియు 30,000 మంది నౌకాదళంలో ఉన్నారు. అంతేకాక, భారత్‌లో 25 లక్షల మంది పారామిలటరీ బలగాలు ఉండగా, పాకిస్థాన్‌లో కేవలం 5 లక్షల మంది మాత్రమే ఉన్నారు.

**– న్యూక్లియర్ సామర్థ్యం: భారత్ ముందంజ**

రెండు దేశాలు న్యూక్లియర్ ఆయుధాలను కలిగి ఉన్నప్పటికీ, గత 20 ఏళ్ల గణాంకాలను పరిశీలిస్తే... భారత్‌లో 180 న్యూక్లియర్ వార్‌హెడ్‌లు ఉండగా, పాకిస్థాన్‌లో 170 ఉన్నాయని అంచనా. భారత్ అగ్ని-5 క్షిపణులు బహుళ లక్ష్యాలను ఒకేసారి ఛేదించగల మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టార్గెటబుల్ రీఎంట్రీ వెహికల్స్ (ఎంఐఆర్‌వీ) సాంకేతికతను కలిగి ఉన్నాయి. అగ్ని-5 రేంజ్ 5,000 నుంచి 8,000 కి.మీ. వరకు ఉండగా, పాకిస్థాన్ యొక్క షాహీన్-3 క్షిపణి రేంజ్ 2,750 కి.మీ. మాత్రమే.

## మూగజీవాలైన కుక్కలు పెద్ద సమస్య కాదు



అయితే, దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలపై జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సుప్రీం ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. మనం రోజు రోజుకూ సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. 'మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదు. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదు. ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు తీసుకోవాలి' అని సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

## తిక్క రేగిందంటే బ్రహ్మోస్ క్షిపణుల వర్షం కురిపిస్తాం

వ్యాఖ్యలకు మాకు తిక్క రేగిందంటే వరుస పెట్టి బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగిస్తాము' అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత డ్యాములు కూల్చేస్తామంటూ పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై కూడా మిథున్ చక్రవర్తి తనదైన శైలిలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. '140 కోట్ల మంది మూత్ర విసర్జన కోసం డ్యామ్ కట్టే ఆలోచనలో ఉన్నాము. ఆ తరువాత డ్యామ్ గేట్లు తెరిస్తే భారీ సునామీ వస్తుంది. ఇదంతా బిలావల్‌ను ఉద్దేశించి అన్నాను. పాక్ ప్రజలపై నాకు ఎలాంటి కోపం లేదు' అని మిథున్ చెప్పారు. అమెరికా మద్దతు లభించడమో మరొకటో తెలీదు కానీ గత కొద్ది రోజులుగా పాక్ నేతలు మళ్లీ పిచ్చి ప్రేలాపనలు మొదలెట్టారు. అమెరికా వేదికగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ అణు హెచ్చరికలు చేశారు. తమ దేశ ఉనికికి ముప్పు వచ్చిన పక్షంలో తమతో పాటు సగం ప్రపంచం అంతమైపోతుందంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. ఈ క్రమంలో పీపీపీ పార్టీ నేత బిలావల్ భుట్టో కూడా రెచ్చిపోయారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. యుద్ధం మినహా మరో ప్రత్యామ్నాయం లేని పరిస్థితి భారత్ కల్పిస్తోందంటూ అన్యాయంగా బెదిరింపులకు దిగారు. పాక్‌తో ఘర్షణల్లో ఓటమి కారణంగానే భారత్ సింధు నదులపై డ్యామ్‌ల నిర్మాణానికి నడుం కట్టిందని అన్నారు.

పహల్గాం దాడి తరువాత భారత్ పాక్‌కు బుద్ధి చెప్పేందుకు బహుళ అంచెల వ్యూహం ప్రయోగించింది. అటు ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలను మట్టి కరిపించడంతో పాటు సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందాన్ని కూడా నిలుపుదల చేసింది. ఇరు దేశాల మధ్య స్నేహసంబంధాల ఆధారంగా ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని అప్పట్లో భారత్ పేర్కొంది. తమపై పాక్ అకారణంగా విషం చిమ్ముతున్న నేపథ్యంలో ఒప్పందాన్ని కొనసాగించలేమని స్పష్టం చేసింది.




## అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై కేంద్రం కీలక ప్రకటన



మని తెలిపింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద మంగళవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత్ నుంచి ఎగుమతి అయ్యే కొన్ని వస్తువులపై అమెరికా ఆగస్టు 7 నుంచి 25 శాతం సుంకం విధించిందని మంత్రి తెలిపారు. దీనివల్ల అమెరికాకు జరిగే మొత్తం భారత ఎగుమతుల్లో దాదాపు 55 శాతం విలువపై ప్రభావం పడుతుందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా, మరికొన్ని భారతీయ వస్తువులపై ఈ నెల, అంటే ఆగస్టు 27 నుంచి అదనంగా మరో 25 శాతం సుంకాన్ని విధించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఫార్మాస్యూటికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి కీలక రంగాల ఉత్పత్తులపై ఇప్పటివరకు ఎలాంటి అదనపు సుంకాలు విధించలేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా విధించిన సుంకాల వల్ల భారత ఎగుమతులపై, ముఖ్యంగా టెక్స్‌టైల్స్ రంగంపై పడే ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని జితిన్ ప్రసాద తెలిపారు. ఉత్పత్తి నాణ్యత, డిమాండ్, ఒప్పందాలు వంటి అనేక అంశాలు ఈ ప్రభావాన్ని నిర్ధారిస్తాయని అన్నారు. ఈ విషయంపై ఎగుమతిదారులు, పారిశ్రామిక వర్గాలతో సహా అన్ని భాగస్వామ్య పక్షాలతో ప్రభుత్వం నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని ఆయన చెప్పారు. రైతులు, కార్మికులు, పారిశ్రామికవేత్తలు, ఎంఎస్ఎంఈల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న తాజా సుంకాల నిర్ణయాలను భారత ప్రభుత్వం "అన్యాయ మైనవి, అహేతుకమైనవి, సమర్థనీయం కానివి" అని అభివర్ణించింది. "భారతదేశంలోని 140 కోట్ల ప్రజల ఇంధన భద్రతను దృష్టిలో ఉంచుకుని, మార్కెట్ అంశాల ఆధారంగానే మా దిగుమతులు ఉంటాయి. ఈ విషయంలో మా వైఖరిని ఇప్పటికే స్పష్టం చేశాం. అనేక ఇతర దేశాలు కూడా తమ జాతీయ ప్రయోజనాల కోసం చర్యలు తీసుకుంటుంటే... కేవలం భారత్‌పైనే అమెరికా అదనపు సుంకాలు విధించడం అత్యంత దురదృష్టకరం" అని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.

## రద్దీ నిర్వహణ, మర్యాదపూర్వక ప్రవర్తన, భద్రత ముఖ్యం

చంద్రబాబు శుక్రవారం ప్రారంభించనున్నారు. జిల్లాలో మంత్రులు ప్రారంభించనున్నారు.

మరోవైపు ఇప్పటికే కర్ణాటక, తెలంగాణల్లో ఈ మహిళ ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేస్తున్నార. ఈ పథకం వల్ల మహిళలు భారీగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారు. జీరో టికెట్‌తో వారంతా రాష్ట్ర వ్యాప్తంగా ప్రయాణిస్తున్నారు. అందువల్ల తెలంగాణలోని రేవంత్ ప్రభుత్వం ప్రతి ఏటా రూ. 2 వేల కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తోంది. దాదాపుగా కర్ణాటకలో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. ఈ పథకం అమలుపై ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేసింది. అందులో భాగంగా ఈ పథకం అమలవుతున్న కర్ణాటక, తెలంగాణాల్లో ఏపీ అధికారులు, మంత్రుల బృందం పర్యటించింది. అందుకు సంబంధించిన వివరాలు సేకరించి.. ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ క్రమంలో ఈ పథకం అమలు చేయాలని నిర్ణయించారు. అయితే ఈ పథకం గతంలోనే ప్రారంభించాలని ప్రభుత్వం భావించింది. కానీ వివిధ కారణాల వల్ల ఈ పథకం వాయిదా పడుతూ వస్తోంది. చివరకు ఈ ఏడాది 15వ తేదీన ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు.

## ఆపరేషన్ వికటించి గర్భిణి మృతి

అవుతుంది అని చెప్పిన సిబ్బంది ఉన్నట్లుండి నొప్పులు రాలేదని, ఇంజెక్షన్ వేస్తామని భర్తకు చెప్పారు. సిజేరియన్ చేస్తామని చెప్పడంతో ఆయన మీరు ఏమైనా చేయండి నా బిడ్డ.. భార్య క్షేమంగా ఉండాలి అని వైద్యురాలిని కోరాడు. ఆరోగ్య శ్రీ కోసం ఫొటో తీయాలని ఆసుపత్రి సిబ్బంది చెప్పారన్నారు. ఆరోగ్య శ్రీ ప్రక్రియ ఆలస్యం అవుతుంది అని చెప్పడంతో తను డబ్బులు కూడా తీసుకోవచ్చానన్నారు. ఉదయం 7.30 కు ఆపరేషన్ థియేటర్ కు తీసుకొని వెళ్లి 8 గంటలకు మగ బిడ్డ జన్మించాడు అని తీసుకువచ్చారు. అయితే తన భార్యను చూపమంటే చూపలేదని భర్త సమీర్ వాపోయాడు. తరువాత మీ భార్యకు ఊపిరితిత్తులలో నీరు చేరిందని ట్రీట్మెంట్ చేస్తున్నామని 4 గంటలు హడావిడి చేశారన్నారు. తరువాత నా భార్య చనిపోయిందని చెప్పారని విలపించాడు. నా భార్య ఉదయమే చనిపోయినా చెప్పకుండా మోసం చేశారని ఆరోపించారు. వైద్యురాలి నిర్లక్ష్యం మూలంగానే నా భార్య చనిపోయిందని ఆయన వాపోయాడు. భర్త సమీర్ రోధనలు మిన్నంటాయి. సమీర్ తోపాటు బంధువులు ఆందోళనకు దిగారు. వైద్యురాలు సమాధానం చెప్పాలని సిబ్బందిని నిలదీశారు. పరిస్థితి విషమిస్తుండగా పోలీసులు రంగ ప్రవేశం చేశారు.



## ఒంగోలు పీఎస్‌లో విచారణకు హాజరైన ఆర్జీవీ

చేసుకున్నారు. గత వైఎస్సార్సీపీ హయాంలో 'వ్యూహం' సినిమా ప్రమోషన్‌లో భాగంగా చంద్రబాబు, పవన్, లోకేశ్‌ల ఫొటోలను మార్ఫింగ్ చేశారు. దీనిపై గతేడాది నవంబర్ 10న మద్దిపాడు పోలీస్‌స్టేషన్‌లో రామ్‌గోపాల్‌వర్మపై మద్దిపాడు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎం. రామలింగం ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. దీనిపై విచారణ చేపట్టిన పోలీసులు ఒంగోలు తాలూకా పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని నోటీసులు పంపగా ఈరోజు ఆయన విచారణకు హాజరయ్యారు.

ఈ కేసులో భాగంగానే గతంలో ఫిబ్రవరి 7న రామ్‌గోపాల్‌వర్మను ఒంగోలు తాలుకా పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరైన విషయం తెలిసిందే. మొత్తం 9 గంటల పాటు సాగిన విచారణలో 40కి పైగా ప్రశ్నలు



వేశారు. ఎవరికి ప్రయోజనం చేకూర్చాలని వ్యూహం సినిమా తీశారని మార్ఫింగ్ ఫొటోలు చేసి ప్రతిపక్ష నేతలను కించపరిచినందుకు ఏం లాభం చేకూరిందని? దీని వెనక ఎవరు ఉన్నారని అతణ్ని ఒంగోలు సీఐ శ్రీకాంత్‌బాబు ప్రశ్నించారు.

గతంలో జరిగిన విచారణ సమయంలో ఎక్స్ ఖాతా తనదేనని తెలిపిన రామ్‌గోపాల్‌వర్మ, అయితే అందులో ఎవరు పోస్ట్ చేశారో తెలియదని చెప్పినట్లు తెలిసింది. మిగిలిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా, విచారణకు అతను సహకరించలేదని సమాచారం. అయితే ఎక్స్‌లో పోస్ట్‌లు అప్‌లోడ్ చేయడానికి కీలక ఆధారమైన సెల్‌ఫోన్‌ను ఇవ్వాలని పోలీసులు కోరినట్లు తెలుస్తోంది. తాను ఫోన్ లేకుండానే వచ్చానంటూ ఒకసారి, కారులో మరచిపోయానని, కారు హైదరాబాద్ వెళ్లిందంటూ ఆర్జీవీ మరోసారి చెప్పడంతో విచారణ చాలాసేపు నిలిచిపోయింది. ఈ క్రమంలోనే మధ్యలో న్యాయవాది ఫోన్‌తో రామ్‌గోపాల్‌వర్మ ఇతరులతో మాట్లాడినట్లు తెలిసింది.

## వృర్థాల శుద్ధి కర్మాగారాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం

రూ.115.5 కోట్ల మంజూరు చేస్తూ.. ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ప్లాంట్ల నిర్మాణానికి టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించింది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వం చెబుతుంది. కాగా, ప్లాంట్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా.. నిర్మాణాలు చేపట్టాలని సూచిస్తుంది. నిర్మాణాలు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంది. టెండర్ల విషయంలో కూడా ఎలాంటి అవనీతి జరగకుండా.. గుర్తింపు ఉన్న కంపెనీలకు టెండర్లు కేటాయించాలని తెలుపుతుంది. నిర్మాణ సమయంలో ఎమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొచ్చి సమన్వయంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వం సూచిస్తుంది.

## తీవ్ర ఉద్రిక్తతల నడుమ ముగిసిన జడ్పీటీసీ పోలింగ్



శాతం, ఒంటిమిట్టలో 66.39 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఉప ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల్లోనూ అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య గట్టి పోటీ కనిపించింది. పులివెందులలో టీడీపీ తరఫున బీటెక్ రవి అర్ధాంగి మారెడ్డి లతారెడ్డి, వైసీపీ తరఫున హేమంత్‌రెడ్డి ప్రధాన అభ్యర్థులుగా బరిలో నిలిచారు. ఒంటిమిట్టలో టీడీపీ నుంచి ముద్దు కృష్ణారెడ్డి, వైసీపీ నుంచి ఇరగం రెడ్డి పోటీ పడ్డారు. రెండు చోట్లా మొత్తం 11 మంది చొప్పున అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. కాగా, ఒంటిమిట్టలో పోలింగ్ సందర్భంగా తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అక్కడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మేనమామ కె. రవీంద్రనాథ్ రెడ్డి తన అనుచరులతో కలిసి దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో వారు పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న బారికేడ్లు, కుర్చీలను తోసివేయడంతో అక్కడ గందరగోళం చెలరేగింది. వెంటనే స్పందించిన భద్రతా సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. వైసీపీ నేతలను చెదరగొట్టి, పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు తీసుకున్నారు.


## ముగిసిన కర్నూలు జిల్లా స్థాయి యోగా పోటీలు

- ఓవరాల్ ఛాంపియన్షిప్ సాధించిన ఇండస్ స్కూల్ క్రీడాకారులు
- రెండవ స్థానంలో కేశవరెడ్డి విద్యార్థులు
- మూడో స్థానంలో నిలిచిన ఆదోని క్రీడాకారులు



మనగళం, కర్నూలు సిటీ: కర్నూలు జిల్లా యోగా సంఘం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన కర్నూలు జిల్లా స్థాయి యోగా పోటీలు మంగళవారంతో ముగిసినట్లు జిల్లా యోగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు అవినాష్ శెట్టి, ముని స్వామి తెలిపారు. ఈ పోటీలలో 65 పాయింట్లుతో ఇండస్ పాఠశాల క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారని వారు చెప్పారు. అదేవిధంగా 60 పాయింట్లుతో వెంకటరమణ కాలనీలోని కేశవరెడ్డి పాఠశాల నిలువగా, 50 పాయింట్స్ తో మూడో స్థానంలో ఆదోని క్రీడాకారులు నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు అవుట్డోర్ స్టేడియంలో ఏర్పాటుచేసిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి యోగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండు లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సాయి కృష్ణ, ఛాంపియన్షిప్ డైరెక్టర్ శ్రీనివాసులు ముఖ్య అతిధులుగా హాజరై బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా యోగ సంఘం సభ్యులు లోకేష్,శేషఫని, అక్బర్, కేశవ, విశ్వతేజ, పద్మలత, లలనప్రియ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



- 15న లేబర్ కమిషనర్ ఆఫీస్ ముట్టడి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ నగరంలోని శరీన్ నగర్ మట్టి పని అడ్డా మేస్త్రీల జనరల్ బాడీ సమావేశము కల్లూరు సూర్యనారాయణ భవన్ నందు సీఐటీయూ నగర నాయకులు ఏసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఏపీ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.నరసింహులు, జిల్లా నాయకులు కె సుధాకరప్ప హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల పట్ల చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై పలుమార్లు వినతులు సమర్పించినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని, దీంతో ఈ నెల 15వ తేదీన విజయవాడలోని లేబర్ కమిషర్ ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చామని, కార్మికులు తరలిరావాలని కోరారు. సమావేశంలో మట్టి పని మేస్త్రీల సంఘం కార్యదర్శి ఎం జె ఈశ్వరమ్మ, అధ్యక్షులు ఎం దాసున్న, శ్రీనివాసులు, శ్రీను, మరియమ్మ, ఎల్లమ్మ, సరోజమ్మ, రమాదేవి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## జండా ఆవిష్కరణ చేసిన ప్రాజెక్టు డైరెక్టర్




మన గళండోన్ ఈరోజు మంగళవారం “ ఆజాదీ కా అమృత్ మహోత్సవ్- హర్ ఘర్ తిరంగా “ ప్రోగ్రామ్ లో భాగంగా ఉడుములపాడు గ్రామం లో అమృత్ సరోవర్ దగ్గర ఉపాధి హామీ శ్రామికులతో ప్రాజెక్ట్ డైరెక్టర్ సూర్యనారాయణ జెండా ఆవిష్కరణ చేయడమైనది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధ , అబ్దుల్ షకుర్ మరియు టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధిసిబ్బంది పాల్గొన్నారు.




## ఇస్వి పోలీసు స్టేషన్ తనిఖీ

మనగళం, కర్నూలు : ఇస్వి పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తనిఖీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలని పోలీసులకు సూచించారు. జిల్లా ఎస్పీ వెంట ఆదోని డీఎస్పీ హేమలత, ఆదోని రూరల్ సీఐ నల్లప్ప , పోలీసు సిబ్బంది ఉన్నారు.

## బీసీల మహాధర్నాకు మద్దతు ఇవ్వండి

- సీఎం చంద్రబాబును కలిసిన బీసీ నేతలు



మనగళం, కర్నూలు సిటీ : జాతీయ స్థాయి హక్కుల సాధనకు ఢిల్లీలో ఈ నెల 18,19 తేదీలలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం చేపట్టనున్న మహాధర్నా, సెమినార్ కు మద్దతు ఇవ్వాలని ఆ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరావు యాదవ్, ఇంచార్జ్ యలగాల నుకానమ్మ యాదవ్ తదితర నాయకులు సీఎం చంద్రబాబును కోరారు. ఈ మేరకు చంద్రబాబును కలిసిన వారు సీఎంకు బీసీ కండువా వేసి పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులను ధర్నాకు మద్దుతుగా పంపించాలని విన్నవించారు. స్పందించిన సీఎం బీసీలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, భవిష్యత్తులో ఇంకా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నుముక అని, వెనుకబడిన వర్గాలను రాజ్యాధికారానికి దగ్గర చేస్తూ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలని ఆలోచనలతో ముందుకు సాగుతున్నామన్నారు. బీసీలకు తమ మద్దతు ఎల్లప్పడు ఉంటుందని సీఎం భరోసా ఇచ్చారు.

## నైపుణ్యాభివృద్ధి రంగాలపై చర్చించిన ఎంపీ నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : ఢిల్లీలోని పార్లమెంటులో మంగళవారం లేబర్, టెక్స్టైల్స్ అండ్ స్కిల్ డెవలప్మెంట్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. కమిటీ సభ్యుడైన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సమావేశానికి హాజరయ్యారు. లేబర్, టెక్స్ టైల్స్, నైపుణ్యాభివృద్ధి రంగాలకు సంబంధించిన పలు అంశాలపై కమిటీ చర్చించినట్లు ఎంపీ తెలిపారు.

## కష్టపడ్డారు... సాధించారు

- కానిస్టేబుల్ ఉద్యోగాలుగా ఎంపికైన అభ్యర్థులను అభినందించిన డీవైఎఫ్ఐ నాయకులు



మనగళం, కర్నూలు సిటీ : బస్టాండ్ సమీపానున్నడీవైఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర అధ్యక్షతన అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎక్సైజ్ సీఐ చంద్రహాస్ తోపాటు కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ బాబు, డీవైఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి నగేష్, జిల్లా కార్యదర్శి అబ్దుల్లా తదితర నాయకులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ మాట్లాడుతూ నిరంతరం కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగులు సాధించిన అభ్యర్థులు అభినందనీయులన్నారు. గౌరవప్రదమైన శాంతిభద్రతలను కాపాడే వృత్తిని ఎన్నుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఆనంద్ బాబు, నగేష్, అబ్దుల్లా మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ లో కేవలం 450 కానిస్టేబుల్ ఉద్యోగాలు విడుదల చేస్తే పెద్ద ఎత్తున పోరాటాలు చేసి కేసులు సైతం ఎదుర్కొని 6100 ఉద్యోగాలకు పెరగడానికి నిరుద్యోగులు డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటం చేయడం వల్లే సాధ్యమైందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం ఉద్యమాలను ఉధృతం చేద్దామని పిలుపునిచ్చారు. అనంతరం నూతన పోలీస్ అభ్యర్థులకు శాలువా కప్పి మెమొంటోలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ నాయకులు అంజి, విశ్వనాథ్, సాయి, రాము, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతుల్లోనే దేశాభివృద్ధి

జిల్లా యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువజన దినోత్సవ వేడుకలు, హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యువత తోనే దేశ అభివృద్ధి జరుగుతుందని, దేశ అభివృద్ధికి దృఢ సంకల్పంతో యువత ముందుకు నడవాలని కోరారు. స్థానిక యువత, ప్రపంచ మరియు దేశ అభివృద్ధి ఆశయాలను అనుగుణంగా సమాజ-ఆధారిత వాస్తవాలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక పాత్రను పోషించాలన్నారు. అలాగే స్వాతంత్ర సమర యోధుల త్యాగాలను వమ్ము కాకుండా, వారి ఆశయాలకు అనుగుగుణగా నడవాలి అని పిలుపునిచ్చారు.

## చదువు, ఆరోగ్యం... రెండూ ముఖ్యమే

- ఆల్బెండజోల్ మాత్రల ఉపయోగాలు తెలుసుకోవాలి
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మనగళం, కర్నూలు సిటీ : విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. పౌష్టికాహార లోపం, రక్తహీనత నివారణకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. మంగళవారం స్థానిక బి.క్యాంప్ లో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చదువు మీద శ్రద్ధ పెట్టి చదువుకోడానికి, మెదడు చురుగ్గా పనిచేయడానికి విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. చిన్న పిల్లల్లో, బాల బాలికల్లో పౌష్టికాహార లోపం , రక్తహీనతకు కారణమయ్యే నులిపురుగులను నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేస్తోందన్నారు. ప్రతి విద్యార్థి ఆల్బెండజోల్ మాత్రలను వేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. నులిపురుగులు శరీరంలో ఉంటే రక్త హీనత కు గురి కావల్సి వస్తుందని హెచ్చరించారు. ఏదైనా కారణం చేత మాత్రలు అందని విద్యార్థులకు వారు పాఠశాల రాగానే మాత్రలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఐరన్ తో కూడుకున్న పౌష్టికాహారాన్ని తీసుకొని రక్తహీనత లేకుండా ఉండాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో వైద్యులు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించినప్పుడు హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్నట్లయితే, వారికి ఏఎన్ఎం లు ఐరన్, ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్ లను ఇస్తున్నారా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలకు కాంపౌండ్ వాల్ కావాలని పాఠశాల సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ డీఈఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో డీఎం హెచ్ ఓ డా. శాంతి కళ, డీ ఈ ఓ శామ్యూల్ పాల్, హెడ్ మాస్టర్ మేరీ సునీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి




మనగళం, కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు పోలీసులు శక్తి యాప్ పై ప్రజలకు అవగహన కల్పిస్తున్నారు. స్కూళ్ళు, కళశాలలు, బస్టాండ్, రైల్వే స్టేషన్ తదితర కూడళ్లలో ప్రజలకు శక్తి యాప్ ప్రయోజనాలను వివరిస్తున్నారు. మహిళల సెల్ ఫోన్ లలో శక్తియాప్ డౌన్లోడ్ చేస్తున్నారు పోలీసులు. మార్చి 8 నుండి ఇప్పటివరకు జిల్లాలో 14,137 మంది శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకున్నారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి మహిళ శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేకుండా శక్తి యాప్ ద్వారా డయల్ 112, ఎస్ ఓ ఎస్ బటన్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చున్నారు. మహిళలకు పోలీసులు అత్యవసర సహాయం అందించేందుకు శక్తి యాప్ పనిచేస్తుందన్నారు. శక్తి యాప్ 7993485111 నెంబర్ కు మహిళలు కాల్ చేసినా, మెసేజ్ చేసినా సంబంధిత కమాండ్ కంట్రోల్ రూమ్ కు సంకేతాలు వెళ్లిన వెంటనే శక్తి టీమ్ స్పం దించి ఆపదలో ఉన్న మహిళలను ఆదుకుంటారన్నారు. జిల్లాలో మహిళల రక్షణ కోసం శక్తి టీములను ప్రత్యేకంగా ఏర్పాటు చేశామన్నారు. శక్తి టీములను జిల్లాలో జిల్లా హెడ్ క్వార్టర్ టీముతో సహా కర్నూలు, ఆదోని, పత్తికొండ, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ల పరిధిలో మొత్తం 5 శక్తి టీములను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కో టీములో ఇద్దరు మహిళలు, 4 గురు పురుషులతో కలిపి మొత్తం 6 గురు పోలీసులు ఉంటారన్నారు. ఈవ్ టీజింగ్ కు పాల్పడే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం కోసం ప్రత్యేక హాట్ స్పాట్లను గుర్తించి అక్కడ ఈ టీములు పనిచేస్తూ ఉంటాయన్నారు. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లలకు వీడియోల ద్వారా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ ల గురించి అవగాహన కల్పిస్తున్నారన్నారు. పాఠశాలల్లో, ఇంటర్ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఈవ్ టీజింగ్, బాల్య వివాహాలు, ప్రేమ మోసాలు, సోషల్ మీడియా ప్రభావం, సైబర్ క్రైమ్, విద్యా ప్రాధాన్యత వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. చైల్డ్ లైన్ 1098 కు గాని, డయల్ 112 కి గాని , సైబర్ నేరాల నివారణ కోసం డయల్ 1930 నెంబర్లకు ఫోన్ చేసి సహాయం కోసం సంప్రదించాలన్నారు. శక్తి ఎస్ ఓ ఎస్ యాప్ లో కానీ , వాట్సప్ నెంబర్ 7993485111 నెంబర్లో కానీ సంప్రదించవచ్చని జిల్లా ఎస్పీ సూచించారు.



# తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

**- నగరపాలక కమిషనర్ కమిషనర్ పి.విశ్వనాథ్**

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరంలో తాగునీటి సమస్య పరిష్కారానికి, రాబోయే మూడు దశాబ్దాల పాటు ఎలాంటి తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా, జలవనరుల శాఖల అధికారులతో పాటు నగరపాలక ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగర సమీప ప్రాంతాల్లో ఉన్న నీటి ప్రాజెక్టులు, నదులు, రిజర్వాయర్లకు సంబంధించి నీటి వనరులపై చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగర పరిధి రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో రాబోయే మూడు దశాబ్దాలను దృష్టిలో ఉంచుకుని తాగునీటి శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. అమృత్ 2.0 లో భాగంగా మున్సిపల్, ప్రజారోగ్య సాంకేతిక, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ, జలవనరుల శాఖలతో అధికారులతో సమన్వయ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా మూడు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తుంగభద్ర నది, హంద్రీ నది, గోరుకల్లు రిజర్వాయర్‌లపై ప్రాజెక్టుల నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందించాలని కమిషనర్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ప్రజారోగ్య సాంకేతిక శాఖ



ఆర్.రాంమోహన్ రెడ్డి , జలవనరుల శాఖ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ డిఎస్ఈ వి.అమల, పి.డబ్లు. ఎన్.ప్రసాద్ రావు, మున్సిపల్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈలు గిరిరాజ్, నరేష్, క్రిష్ణలత, ఏఈ జనార్ధన్, ప్రవీణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేయాలి

మనగళం, కర్నూలు సిటీ : యువజన సంక్షేమ శాఖ - సెట్కూరు - క్లస్టర్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో సిల్వర్ జూబిలీ డిగ్రీ కళాశాల నుంచి బిర్లాగేట్ వరకు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీలో జాయింట్ కలెక్టర్ నవ్య, 28 బెటాలియన్ కల్నల్ ప్రసాద్, క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కట్టా వెంకటేశ్వర్లు, సీఈఓ సెట్కూరు డా. కె.వేణుగోపాల్ తదితరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ నవ్య మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలలో దేశ భక్తి పెంపొందించడానికి, మరియు నేటి యువత కు స్వాతంత్రం కొరకు పోరాటం చేసిన యోధుల గురించి తెలియజెసేందుకు వివిధ కార్యక్రమాలు చేపడున్నామన్నామని తెలిపారు. ప్రతి ఇంటా జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు.



# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో...

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కిడ్నీ మార్పిడి ప్రక్రియ విజయవంతం అయ్యింది. దీంతో వైద్యులకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె.వెంకటేశ్వర్లు వివరాలను వెల్లడించారు. కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి యందు ఇప్పటి వరకు 5 ట్రాన్స్ ప్లాంట్ సర్జరీలు చేశామన్నారు. గత నెల 17 న డయాలసిస్ రోగికి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేశామని సదరు వ్యక్తి ఆరోగ్యంగా ఉన్నాడని ఇందుకు కృషి చేసిన అవయవ దాత కుటుంబానికి, యూరాలజీ, నెఫ్రాలజీ, అనస్థీషియా విభాగపు వైద్యులకు అభినందనలు తెలిపారు. కిడ్నీ సమస్యతో బాధపడుతూ డయాలసిస్ చేయించు కుంటూ ఉన్న వ్యక్తి "జీవన్ దాన్" లో రిజిస్ట్రేషన్ చేయించు కోవడం ద్వారా అతనికి బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కిడ్నీ జీవందాన్ ద్వారా అలాట్ చేయడం జరిగిందన్నారు. పాముల పాడు మండలం, ఎం కొత్తబనుకచర్ల గ్రామానికి చెందిన తరుణ్ రోడ్డు ప్రమాదంతో గాయపడి జులై 9వ తేదీ నుంచి చికిత్స పొందుతూ ఈ నెల 16న బ్రెయిన్ డెడ్ అయ్యాడన్నారు. జీవనదాన్ వెబ్ సైట్ యందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న పేషెంట్ దేవనకొండ మండలం, కరివేముల గ్రామానికి చెందిన గుర్రం గిరిధర్ ను జులై 16న అడ్మిషన్ చేశామన్నారు. జులై 17న అతనికి కిడ్నీ ట్రాన్స్పరెంట్ చేశామని, ఆ వ్యక్తి చక్కటి ఆరోగ్యంతో ఉన్నారని చెప్పారు. ఎటువంటి ఖర్చు లేకుండా ఉచితంగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేశామని ఆయన వివరించారు. ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ అవసరం ఉన్నవారు జీవనదాన్ వెబ్ సైట్ యందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయట వ్యక్తులను సంప్రదించడం మంచిది కాదని సూచించారు. జీవన్ దాన్ వ్యవస్థ అంతా పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని తెలిపారు.


కిడ్నీ మార్పిడి విజయవంతం

# పన్ను వసూళ్లలో అలసత్వం వహిస్తే చర్యలు



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరపాలకకి ప్రధాన ఆర్థిక వనరైన పన్నుల వసూళ్లలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణతో కలిసి రెవెన్యూ అధికారులు, అడ్మిన్ కార్యదర్శులతో పన్ను వసూళ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. గత ఆర్థిక సంవత్సర ముగిసే నాటికి బకాయిలు ఉన్న ఆస్తి పన్నులను వెంటనే వసూలు చేయాలన్నారు. మొండి బకాయిల జాబితా అధికంగా ఉన్న అధికారులు, అడ్మిన్‌లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అడ్మిన్‌లు సహచర కార్యదర్శులతో కలిసి ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల వసూళ్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. భౌగోళిక సమాచార వ్యవస్థ ఆధారంగా ఆస్తి పన్నులను క్రమబద్ధీకరించాలని, జాప్యం చేయొద్దని పేర్కొన్నారు. అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ మాట్లాడుతూ ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీల మొండి బకాయిలను వెంటనే రాబట్టాలని, మొండిదారులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. అయినప్పటికీ స్పందన రాకపోతే చట్టప్రకారం నడుచుకోవాలని అదనపు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో ఆర్వో వాజిద్, ఆర్ఐ జిఎం శ్రీకాంత్, తిప్పన్న, సుహైల్, రాజు, శివశంకర్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ ఉచిత 4జీ సిమ్ మెగా మేళా

మనగళం, కర్నూలు సిటీ : బీఎస్ఎన్ఎల్ కర్నూలు బిజినెస్ ఏరియా పరిధిలోని అన్ని బిఎస్ఎన్ఎల్ ఆఫీసుల వద్ద గురువారం ఆగస్టు 14వ తేదీ ఉచిత 4 జి సిమ్ మెగా మేళా నిర్వహిస్తామని కర్నూలు బిజినెస్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ జి రమేష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. కర్నూలు , నంద్యాల జిల్లాలోని అన్ని మొబైల్ టవర్లను 4 జి టవర్లుగా మార్చామని తెలుపుతూ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న ఈ ఆగస్టు నెలలో బిఎస్ఎన్ఎల్ ఫ్రీడం ప్లాన్ ను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ ఆఫర్ కింద కేవలం రూ.1కే , 30 రోజులు పాటు ప్రతిరోజు 2 జిబి డేటా, అపరిమితమైన కాల్స్, 100 ఎస్ ఎం ఎస్ లు పొందవచ్చని తెలిపారు. ఇతర ఆపరేటర్ నుండి బిఎస్ఎన్ఎల్ కు పోర్ట్ అయిన వారికి కూడా ఈ ఆఫర్ వర్తిస్తుందని, ఈ ఆఫర్ ఆగస్టు 31వ తేదీ వరకు మాత్రమే ఉంటుందని తెలిపారు. వినియోగదారులు దగ్గర్లో ఉన్న బిఎస్ఎన్ఎల్ ఆఫీసులను, సేవా కేంద్రాలను ఉచిత ఆఫర్ ను పొందగలరని విజ్ఞప్తి చేశారు.




# రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

**- ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాగమధు యాదవ్**

మనగళం, కర్నూలు సిటీ : రాహుల్ గాంధీ గారిని ప్రధాని చేయడమే మా లక్ష్యమని ఆల్ ఇండియా యువజన కాంగ్రెస్ కార్యదర్శి నాగ మధు యాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సన్మాన సభలో నాగ మధు యాదవ్ మాట్లాడారు. అధిష్టానం నన్ను గుర్తించి పదవి ఇచ్చి దేశంలో ఏ ప్రాంతానికైనా వెళ్లేందుకు అవకాశం కల్పించి నందులకు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేస్తానని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనకై పోరాడుతానని చెప్పారు. వచ్చే ఎన్నికలలో యువతను సన్నద్ధం చేసి దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని, రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలియజేశారు. దొంగ ఓట్లతో బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కి పాలిస్తుందని, ఈ దేశ ప్రజలందరికీ తెలిసిపోయిందన్నారు. ఓటు హక్కు మానవుని జన్మ హక్కు అని అలాంటి ఓటును ప్రధాని మోదీ ఎన్నికల కమిషన్ దుర్వినియోగం చేశారని, ఎన్నికల కమిషన్ బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేయుటకు యువత సిద్ధంగా ఉండాలని నాగ మధు యాదవ్ పిలుపునిచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర బాబు మాట్లాడుతూ పార్టీకి ప్రధాన ఆయుధం యువజన కాంగ్రెస్ అని, నాగమధు యాదవ్ విద్యార్థి దశ నుండి జాతీయ స్థాయికి ఎదిగినందుకు అభినందనలు తెలియజేస్తున్నాన్నారు. రాష్ట్రంలో యువజన కాంగ్రెస్ ను బలోపేతం చేయాలని సుధాకర్ బాబు గారు కోరారు. అనంతరం మాజీ డీసీసీ అధ్యక్షులు కే బాబు రావు మాట్లాడుతూ నాగ మధు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగంలో ఎంతో సేవ చేసి అంచలంచెలుగా మారుమూల గ్రామం నుండి ఢిల్లీ స్థాయికి ఎదిగారని విద్యార్థుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి ఈ స్థాయికి ఎదిగినందుకు గర్వంగా ఉందని అభిప్రాయపడ్డారు. ముందుగా నాగ మధు యాదవ్ గారిని బళ్లారి చౌరస్తా నుండి యువజన కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ విభాగాల ఆధ్వర్యంలో ఆహ్వానం పలికి అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి రాజవిహార్ సెంటర్ నందలి శ్రీమతి ఇందిరా గాంధీ గారి విగ్రహమునకు, కోట్ల సర్కిల్ నందలి కోట్ల విజయ భాస్కర రెడ్డి గారి విగ్రహమునకు, పార్టీ కార్యాలయం ముందు దామోదరం సంజీవయ్య గారి విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సన్మాన సభ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఎమ్మిగనూరు కోఆర్డినేటర్ ఎం ఖాసిం వలి, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎన్ ఎస్ యు ఐ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధోని రాజు, ఎన్ ఎస్ యు ఐ ఉమ్మడి కర్నూలు జిల్లాల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, వీరేష్, కిసాన్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు పోతుల శేఖర్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టీయూసీ సిటీ అధ్యక్షులు ఆర్ ప్రతాప్, యువజన కాంగ్రెస్ సెక్రెటరీ శ్రీనిద్ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హై మాలిక్ భాష, మహేశ్వరయ్య సుబ్బు మల్లేష్ సుహేల్ మొదలగు యువజన సంఘాలు ఎన్ ఎస్ యు



ఐ విభాగాలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అన్న ప్రసాదానికి భారీ విరాళం

మనగళం శ్రీశైలం : ఈ రోజు (12.08.2025) దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ వివరాలు 1,11,000/-శ్రీ యస్. సత్యప్రసాద్, విజయవాడ వారు అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు రవికుమార్ కు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



# సంపాదకీయం

జాతీయ గీతం జనగణమన

భారతదేశ జాతీయగీతం 'జనగణమన' గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే జనగణమనకు ఆ స్వరాన్ని కట్టింది ఒక ఐరిష్ జాతీయురాలని... దానికి వేదికైంది చిత్తూరు జిల్లా మదనపల్లె అనే విషయం చాలా మందికి తెలియదు. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. సంస్కృత పద భూయిష్టమైన బెంగాలీ భాషలో ఉంది. జనగణమన గీతాన్ని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ నిజానికి 1911లోనే రాశారు. అదే ఏడాది డిసెంబర్ 27న కోల్‌కతాలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో కూడా దానిని ఆలపించారు. 1912 జనవరి లో ఈ గీతాన్ని "తత్వ భోదిని" అనే పత్రిక "భారత విధాత" అనే పేరుతో ప్రచురించింది. తర్వాత కూడా జాతీయోద్యమం నేపథ్యంలో ఆ గీతాన్ని అనేక సార్లు, అనేక వేదికల మీద ఆలపించారు. అయితే ఇప్పుడు మనం వినే ట్యూన్‌లో కాకుండా, నిర్దిష్టమైన స్వర కల్పన లేకుండా, ఎవరికి నచ్చిన రాగంలో వాళ్లు పాడుకునేవారు. భారత స్వాతంత్రోద్యమాన్ని బలపరిచిన డాక్టర్ అనీబిసెంట్ మదనపల్లెలో థియోసాఫికల్ కాలేజీని స్థాపించారు. ఐరిష్ జాతీయుడైన ప్రముఖ విద్యావేత్త జేమ్స్ హెన్రీ కజిన్స్ దాని ప్రిన్సిపాల్‌గా ఉండేవారు. లండన్ మ్యూజిక్ కాలేజిలో చదువుకున్న ఆయన భార్య మార్గరెట్ కజిన్స్ అక్కడ సంగీతాన్ని నేర్పించేవారు. 1919లో దక్షిణ భారతదేశ పర్యటనలో ఉన్న రవీంద్రనాథ్ ఠాగూర్ ఒకరోజు బెంగళూరు చేరుకున్నారు. మదనపల్లె వాతావరణం, జేమ్స్ కజిన్స్ కవిత్వం అంటే చాలా ఇష్టమైన ఠాగూర్, కజిన్స్ అక్కడే ఉన్న విషయం తెలుసుకుని, ఆయన విశ్రాంతి కోసం మదనపల్లెలోని థియోసాఫికల్ కాలేజీ చేరుకున్నారు. ఠాగూర్‌కు ప్రశాంత వాతావరణం కలిగిన థియోసాఫికల్ కాలేజీలో ప్రతి బుధవారం భోజనాల తర్వాత విద్యార్థులంతా కలిసి పాటలు పాడేవాళ్లు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఠాగూర్, ఒక కార్యక్రమంలో పాల్గొని, ఆ సందర్భంగా ఆయన స్వయంగా తన గొంతుకతో జనగణమన ఆలపించారు. ఠాగూర్ కంఠస్వరం నుంచి వెలువడిన ఆ పాటకు విద్యార్థులంతా గొంతు కలిపారు. మార్గరేట్ కజిన్స్ కూడా ఆ సమయంలో అక్కడే ఉండి, పాటలోని దేశభక్తిని, జాతీయ భావాన్ని గమనించారు. కానీ అప్పటికి జనగణమనను ఎవరికి వారే తోచిన రీతిలో పాడుకునే వారు. ఎవరూ రాగయుక్తంగా పాడ లేదు. కనుక దానిని తానే స్వరబద్ధం చేయాలని నిర్ణయించు కున్నారు. తెల్లవారి ఆమె ఠాగూర్‌ను కలిసి జనగణమనను స్వరబద్ధం చేయాలన్న తన కోరికను వెలిబుచ్చారు. దీనికి అంగీకరించిన ఠాగూర్, ఆమెకు ఆ పాట అర్థాన్ని వివరించారు. దానికి స్వరం ఎలా ఉంటే బాగుంటుందో సూచించారు. తర్వాత మార్గరేట్ కజిన్స్ తన విద్యార్థినుల సహాయంతో ప్రతి పదానికి అర్థం తెలుసుకుంటూ దానికి. బాణీ సమకూర్చారు. తర్వాత ఠాగూర్‌కు తాను కట్టిన స్వరాన్ని వినిపించారు. కొన్ని చిన్న చిన్న సంగీత పరికరాలతో విద్యార్థులు రాగయుక్తంగా పాడిన జనగణమన గీతాన్ని విన్న ఠాగూర్ ఆమెను ఎంతగానో అభినందించారు. బెంగాల్‌లో పుట్టిన జనగణమన గీతం మదనపల్లెలో స్వరాన్ని సమకూర్చు కున్నది. రవీంద్రనాథ్ ఠాగూర్ మదనపల్లెలో ఉన్న సమయంలోనే ఒక ఉదయాన థియోసాఫికల్ కాలేజీ ప్రాంగణం లోని చెట్టుకింద కూర్చుని జనగణమనను ఆంగ్లం లోనికి అనువదించారు కూడా. తర్వాత దానిని తన అందమైన చేతిరాతతో రాయడమే కాకుండా, కింది భాగంలో దాని పేరు 'మార్నింగ్ సాంగ్ ఆఫ్ ఇండియా' అని రాశారు. దాని కింద ఫిబ్రవరి 28, 1919 అని రాసి, సంతకం చేసి, మార్గరేట్ కజిన్స్‌కు బహుమానంగా ఇచ్చారు. మదనపల్లె కాలేజీ వదలివెళ్లే ముందు ఠాగూర్ దానిని 'దక్షిణ భారతదేశపు శాంతినికేతన్' అని కీర్తించారు. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ముందుగా ఠాగూర్ సృష్టించారు. దేశభక్తి గేయమైన జనగణమన బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది. 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది... 'జన గణ మన' ఇక నుంచీ మన కొత్త గణతంత్ర రాజ్యానికి జాతీయ గీతమనీ, దీన్ని అంతా గౌరవించి ఆదరించాలనీ 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఓ ప్రకటన చేశారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో మహోన్నత పాత్ర పోషించిన 'వందేమాతరం' గీతాన్ని కూడా జన గణ మనతో సమానంగా గౌరవించి ఆదరించాలి" అని ఆ రోజున రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. భారతదేశ రాజ్యాంగం ఆర్టికల్ 51ఏలో ఈ గీతాన్ని గౌరవించా లంటూ ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రస్తావన కనిపిస్తుంది. "ప్రతి పౌరుడూ రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలి. జాతీయ పతాకం, జాతీయ గీతం వంటి రాజ్యాంగ ఆదర్శాలు, లక్ష్యాలు, సంస్థలను గౌరవించాలి" అని ఈ చట్టం పేర్కొంటున్నది. ప్రార్థనగా, కృతజ్ఞతగా పఠించే 52 సెకన్ల ఈ చిన్న గీతానికి ఉన్నంత గుర్తింపు , భారత దేశంలో, ప్రపంచంలో కూడా మరే గీతానికీ లేదు. మన జాతీయ గీతం దేశ సమైక్యతకు సరైన ప్రతీకగా నిలిచింది. జాతీయ గీతం, జాతీయ పతాకం పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు ప్రదర్శించడమంటే మాతృభూమిని గౌరవించు కోవడమే అవుతుంది. ఇది ప్రతి ఒక్కరిలో దేశభక్తిని, జాతీయ భావాన్ని నింపడానికి ఉపకరిస్తుంది. జనగణమన పాడినప్పుడు దాని అర్థాన్ని కూడా ఒక్కసారి మననం చేసుకోవాలి. దాని నేపథ్యాన్ని, అర్థాన్ని, ప్రాధాన్యతను గుర్తించి, తర్వాత తరం వారికి చేర్చాల్సిన అవసరం అనివార్యంగా ఉంది

## జలకనూరు, మద్దిగుండం చెరువులకు గండి

- చెరువులను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్
- మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించిన జేసీ




మనగళం, మిడుతూరు: జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు జలకనూరు, మద్దిగుండం చెరువులకు గండి పడింది. ఈ మేరకు చెరువులను సంబంధిత అధికారులతో కలిసి జిల్లాజాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. జలకనూరు, చింతలపల్లి, సుంకేసుల పంటలకు ప్రమాదం జరుగుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారని, మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సమస్య పరిష్కరించి సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకుంటామని జేసీ తెలిపారు.

## ఆటోబైకు ఢీ వ్యక్తి మృతి.



మన గళం బనగానపల్లె : నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం పలుకూరు అడ్డరోడ్డు వద్ద ఆటో– బైక్ ఢీ కొన్న ఘటన మంగళవారం చోటు చేసుకుంది. బైకుపై వెళ్తున్న బుడగ జంగాల చరణ్(19) అక్కడికక్కడే మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు బుడగ జంగాల చరణ్ వ్యాపార నిమిత్తం పలుకూరు వచ్చి వ్యాపారం చేసుకుని తిరుగు ప్రయాణం బేతంచర్లకు బయలుదేరగా బేతంచర్లకు చెందిన ట్రాలీ ఆటో పలుకూరు కు వస్తుండగా గ్రామం సమీపంలోకి వచ్చేసరికి ట్రాక్టర్ ముందు వస్తుండగా ట్రాక్టర్ వెనకాల ట్రాలీ ఆటో వస్తుంది . ట్రాక్టర్ సైడ్ ఇవ్వడంతో ట్యాలీ ఆటో – బైక్ ఎదురెదురుగా 'ఢీ'కొన్నాయి . బైక్ పై వెళ్తున్న బుడగ జంగాల చరన్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న నందివర్గం పోలీసులు పరిశీలించి బుడగ జంగాల చరన్ మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడి స్వగ్రామం బేతంచెర్ల గ్రామవాసిగా నందివర్గం పోలీసులు గుర్తించారు.



## అడుగు పెట్టేది ఎలా?

- రిజిస్ట్రేషన్ కోసం వస్తే బురద మాయం
- కాలు జారితే బురదలో పడాల్సిందే
- బెంబేలు ఎత్తుతున్న రైతులు, రియల్ ఎస్టేట్ దారులు.
- కనీస అవసరాలు లేని కార్యాలయం
- పట్టించుకోని పాలకులు అధికారులు.






మన గళండోన్ ప్రభుత్వానికి ఆదాయాన్ని తెచ్చే ముఖ్యమైన వనరు రిజిస్ట్రేషన్ శాఖ. నూతన రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లాలంటే ప్రజలు అడలీ పోతున్నారు. చిన్న వర్షానికి కార్యాలయం అంతా బురదమయం అవుతుండడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వచ్చే ప్రజలు సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తుంది. ఈ కార్యాలయానికి కనీస వసతులైన మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కార్యాలయానికి దగ్గర ఎటువంటి సదుపాయాలు లేకపోవడంతో వచ్చిన వారంతా గంటల తరబడి వేచి ఉండడం సర్వర్లు పనిచేయకపోవడం డాక్యుమెంట్ రైటర్లు సరైన సమయానికి రిజిస్ట్రేషన్ పత్రాలు తయారుచేసి ఇవ్వడానికి కొంత జాప్యం జరుగుతుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఎంతోమంది నిరసనలు ఉద్యమాలు ధర్నాలు చేపట్టిన కూడా అట్టహాసంగా కార్యాలయాన్ని మార్చడం వల్ల వసతుల సంగతి దేవుడెరుగు కార్యాలయం లో పలికి వెళ్లాలంటే నే భయపడిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు పాలకులు కార్యాలయం వద్ద మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని ప్రజల కోరుతున్నారు.

## నాయి బ్రాహ్మణుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం..మంత్రి బిసి

మన గళం బనగానపల్లె : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాయి బ్రాహ్మణుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం అన్నారు. సెలూన్ షాపులకు అందిస్తున్న ఉచిత విద్యుత్తును 200 యూనిట్లకు నేడు కూటమి ప్రభుత్వం పెంచిన శుభ సందర్భంగా బనగానపల్లె నాయి బ్రాహ్మణులు కృతజ్ఞత



సభను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. నాయి బ్రాహ్మణులతో కలిసి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు , బలహీన వర్గాల ప్రభుత్వం. బీసీలకు వెన్నుదన్నుగా నిలవాలని ప్రభుత్వం ఆ కుటుంబాలకు అండగా నిలుస్తోంది. అందులో భాగంగానే గత ఎన్నికలో ఇచ్చిన హామీ మేరకు దేవాలయాల్లో కేశఖండన చేసే నాయి బ్రాహ్మణులకు 25వేలకు వారి పారితోషకాన్ని పెంచినట్లు , అలాగే తాజాగా సెలూన్ షాపులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తును అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నేడు రాష్ట్రంలో ఆర్థిక కష్టాలు ఎన్ని ఉన్నా చెప్పిన హామీలను నెరవేరుస్తున్నామని, 100 కోట్ల రూపాయలు భారమవుతున్నప్పటికీ నాయి



బ్రాహ్మణులకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 40 వేలకు పైగా సెలూన్ షాపులకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు అన్నారు. ఆగస్టు 15 నుంచి శ్రీ శక్తి పథకం కింద రాష్ట్రంలోని మహిళా సోదరీ సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నట్లు తెలిపారు.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి...మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి

మన గళం బనగానపల్లె : ప్రజల నుంచి వచ్చే సమస్యలు, వినతులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యక్షంగా స్వీకరించడం జరిగింది. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.



# అసెస్మెంట్ సర్వే రేపటిలోపు పూర్తి చేయండి

**- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




మనగళం, కర్నూలు : పీ4 పాలసీ కి సంబంధించి పెండింగ్ లో ఉన్న నీడ్ అసెస్మెంట్ సర్వే రేపటి లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం పి4 పాలసీ, ఈపీటీఎస్ డాక్యుమెంట్స్ అప్లోడ్ అంశాల పై జిల్లా కలెక్టర్ ఆర్డీఓ లతో, మున్సిపల్ కమిషనర్ లతో, ఎంపిడిఓ లతో, టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి 4 పాలసీ కింద జిల్లాలో ఇప్పటివరకు 50 వేల 904 బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారన్నారు... ఇందు కోసం కృషి చేసిన ఆర్డీఓ లు, మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను కలెక్టర్ అభినందించారు. ఇంకా 9 వేల బంగారు కుటుంబాల దత్తత ప్రక్రియ పెండింగ్ లో ఉందన్నారు.. ఇందులో 2 వేల 600 ఆదోని నియోజకవర్గంలోనే పెండింగ్ లో ఉందన్నారు. ఈ అంశంపై పర్యవేక్షించి పెండింగ్ లో ఉన్న దత్తత ప్రక్రియను పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదోని సబ్ కలెక్టర్ ను ఆదేశించారు. బంగారు కుటుంబాలకు ఏమేమి అవసరాలు ఉన్నాయి అని చేసే నీడ్ అసెస్మెంట్ సర్వే అంశం పై మండలాల వారీగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పీటీఎస్ ఆన్లైన్ పోర్టల్ లో డాక్యుమెంట్స్ అప్లోడ్ కు సంబంధించి అన్ని శాఖల అధికారులు మెమో లు, జీఓ లు, సర్క్యులర్ లు, ప్రొసీడింగ్ లు, కార్యాలయ ఉత్తర ప్రత్యుత్తరాలు లాంటివి అని కూడా స్కానింగ్ చేసి అప్లోడ్ చేయాలన్నారు. దాదాపు 80 వేల వరకు అప్లోడ్ చేశారని, హొళగుంద, కొసిగి, కృష్ణగిరి, మంత్రాలయం, మద్దికెర, కౌతాళం మండలాల ఎంపిడిఓ లు అప్లోడ్ చేయడంలో వెనుకబడి ఉన్నారన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్ డి ఓ భరత్ నాయక్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

**- విద్యార్థులకు నాణ్యమైన విద్యానందించాలి**
**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




మనగళం, నంద్యాల : విద్యాభివృద్ధికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సూచించారు. పాఠశాల విద్య అభివృద్ధి చెందుతే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జిల్లా విద్యాశాఖ వారి ఆధ్వర్యంలో ఎంఈఓ లు, డిప్యూటీ డీఈవోలు, మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, గిరిజన సంక్షేమ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో జిల్లాస్థాయి స్కూలింగ్, బిల్డింగ్ బ్లాకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోది గారు మన దేశం 2047 కల్లా అభివృద్ధి చెందిన దేశంగా మార్పు చెందాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నారన్నారు. 2047కి భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో 100 శాతం మార్కులు సాధించే విధంగా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యలో వెనుకబడిన వారిని గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించి మంచి మార్కులు సాధించే విధంగా చూడాలన్నారు.విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉపాధ్యాయులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకొని విద్యాభివృద్ధి చెందే విధంగా చూడాలన్నారు. ఇందుకోసం ప్రస్తుతం పాఠశాల విద్య ఎలా ఉంది. ఇందులో ఏమేమి సమస్యలున్నాయి. ఈ సమస్యలను అధిగమించడానికి మనం ఏమిచేయాలి, ఎలా చేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుంది తదితర విషయాలను జిల్లా కలెక్టర్ కూలంకుశంగా వివరించారు. కార్యక్రమంలో డీఈవో జనార్దన్ రెడ్డి, ఎంఈఓ లు, డిప్యూటీ డీఈవోలు,మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ,సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి

**- ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించాలి**
**- జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ శీరంగరాజ్**




మనగళం, నంద్యాల : నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వ విద్యారంగాన్ని కూటమి సర్కార్ పరిరక్షించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ మాజీ జాతీయ అధ్యక్షులు మురళీధర్, రాష్ట్ర కార్యదర్శి నాసర్, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రంగనాయుడు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాల సందర్భంగా నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ సెంటర్ నుంచి రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియం వరకు జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్ అధ్యక్షతన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన విద్యావిధానంపై నిర్వహించిన సదస్సులో వారు ప్రసంగించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, ఎంతోమంది పోరాటాల తో విద్యాభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. దేశంలో శాస్త్రీయ విద్యా విధానం అమలు కావాలని, అందరికీ సమాన హక్కులు, చదువుకోవడానికి అవకాశాలు కావాలని ఏఐఎస్ఎఫ్ పోరాటాలు కొనసాగిస్తూనే ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నూతన జాతీయ విద్యా విధానం వలన విద్యా వ్యవస్థ అనేది నాశనం అయ్యే విధంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో హిందీ ప్రథమ భాష తీసుకోవాలని చేస్తున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యా విధానం లో సంస్కరణలు కావాలి కానీ.. విద్యా వ్యవస్థను నాశనం చేసేవిధంగా నిర్ణయాలు తీసుకోరాదని సూచించారు. దేశంలో మెడికల్ వ్యవస్థ పూర్తిస్థాయిలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అందకుండా ఈ ప్రభుత్వాలు అడుగులేస్తున్నాయని మండిపడ్డారు. తక్షణమే జీవో నెంబర్ 107,77 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉండే స్కాలసిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలన్నారు. కూలడానికి సిద్ధంగా ఉండే సాంఘిక సంక్షేమ హాస్టల్స్ కు నూతన భవనాలు నిర్మించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు, కామాటి పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకి ఆర్గనైజేషన్స్ వెళ్లకూడదని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే మంత్రి నారా లోకేష్ ఇంటిని ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు రామ సుబ్బయ్య , బెనహరు, పులికొండ కన్నా, భార్గవ్, శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సూర్య ప్రతాప్, జిల్లా సహాయ కార్యదర్శి ఎర్రిస్వామి, ఉదయ్, నాయకులు శశిధర్ రెడ్డి, చందు, చంద్రశేఖర నాయక్, గోపి, ప్రదీప్, షాషా తదితర విద్యార్థులు పాల్గొన్నారు.




# తిరంగా యాత్ర




మన గళండోన్ భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు నంద్యాల జిల్లా అధ్యక్షులు డాక్టర్ అభిరుచిమదు , జిల్లా ఇన్చార్జి పోతుగంటి రమేష్ నాయుడు సూచన మేరకు ఈరోజు డోన్ నియోజకవర్గ డోన్ పట్టణం నందు తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగినది. జిల్లా ఉపాధ్యక్షులు సందు వెంకటరమణ గారు మాట్లాడుతూ భారతదేశ సమైక్యత సమగ్రత జాతీయ భావాలు పటిష్టమైన నాయకత్వం ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని వారు తెలియజేశారు. లిభారత్ మాతాకీ జై, మాతరం మాతరం వందేమాతరం, దేశ్ కి రక్షా కౌన్ కరేగా కోన్ కరేగా హంకరెంగా హంకరెంగా, ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయాలి అనే నినాదాలతో స్వామివివేకానంద విగ్రహం నుండి పాత బస్టాండ్ సమైకేంద్రకట్టవరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బద్రి సుధాకర్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఒంటెద్దుబండి కిరణ్ గారు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గాజుల ఉషా లక్ష్మి గారు, నంద్యాల జిల్లా ఐటి కన్వీనర్ ఆరబోలు వీరేష్, పట్టణ ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం గారు, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల విజయభాస్కర్, గొల్ల విజయ్ కుమార్, పట్టణ కార్యదర్శులు అంజి రెడ్డి గారు, ప్రసాద్, ఆకుల విజయ్ కుమార్, ఈశ్వర్,శ్రీ సుధా కాలేజ్ విద్యార్థులు, శ్రీ కాలేజీ విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# జాతీయ జెండా రెపరెపలాడాలి



మనగళం, నంద్యాల : ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని, ప్రజల్లో దేశభక్తి ఉట్టిపడేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలను నిర్వహించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు.

మంగళవారం "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని పురస్కరించుకొని టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు నిర్వహించిన భారీ ర్యాలీని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ దేశమంతా ప్రజలు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు ఉత్సాహంగా జరుపుకుంటున్నారని... ప్రతి ఒక్కరూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల జీవిత గాథలను గుర్తుచేసుకుని దేశ అభివృద్ధికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జరుపుకుంటున్నామన్నారు.

100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ

హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు జిల్లా అధికారులు కలిసి 100 మీటర్ల జాతీయా పతాకంతో టెక్కే మార్కెట్ యార్డ్ నుండి గాంధీ గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ చౌక్ నందు ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పర్యాటక అధికారి సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## క్రిష్ణగిరి మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ నుండి బస్ స్టేషన్ వరకు తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది.

మన గళం, ర్యాలీలో బిజెపి మండల అధ్యక్షులు చిందుకూరి రామలింగం ఎమ్మార్వో రాజేష్ గారు, రెవిన్యూ , వెలుగు, మరియు ఎన్ఆర్ఈజీఎస్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు. అలాగే బీజేపీ మండల ఉపాధ్యక్షుడు సూర్య చంద్రుడు గారు, వాల్మీకి పెద్దయ్య గారు, విషయం పరిషత్ సోమశేఖర్ గారు, హరిశంకర్ గారు, అగవేలి సురేంద్ర గారు పాల్గొన్నారు.



## కౌతాళం పోలీసు స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ



మనగళం, కౌతాళం : కౌతాళం పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ మంగళవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఎక్కువగా విజిబుల్ పోలీసింగ్ చేయాలని, శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. బాధితులు పోలీసుస్టేషన్ ను ఆశ్రయించినప్పుడు వారి సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాల పై, మహిళ చట్టాల పై, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని సిఐ ఎన్. అశోక్ కుమార్ కు ఎస్పీ సూచించారు.

పెద్ద తుంబళం పోలీసు స్టేషన్...

పెద్ద తుంబళం పోలీసు స్టేషన్ ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను, రికార్డుల గదిని, ఫిర్యాదుల విభాగాన్ని పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేర నియంత్రణ కు చర్యలు చేపట్టాలని ఎస్సై మహేష్ కుమార్ కు సూచించారు.

## క్రిమిసంహారక మందులు తీసుకుంటేనే యూరియా ఇస్తాం .



మన గళం అవుకు : భారతదేశంలో రైతే రాజు , జై కిసాన్ , రైతు దేశానికి వెన్నెముక , రైతు దేశానికి అన్నదాత అని అంటుంటారు. కానీ రైతు వ్యవసాయం చేయాలంటే భయపడే పరిస్థితి ఏర్పడుతుంది. రైతు విత్తనాలు వేసి పంట కోసేసరికి రైతుకు మిగిలేది చివరికి అప్పులే. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల కోసం రైతు సేవ కేంద్రాలను ఏర్పాటు చేసి ఎరువులు పంపిణీ చేస్తున్నప్పటికీ రైతులకు ఎరువులు అందక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇదే అదునుగా ప్రవేట్ వ్యాపారులు, గ్రోమోర్ యాజమాన్యాలు విచ్చలవిడిగా ఎరువులను అనుగ్రహించడం మొదలుపెట్టారు. అందుకు నిదర్శనంగా నంద్యాల జిల్లా అవుకు పట్టణ కేంద్రంలో గ్రోమోర్ ఎరువుల కంపెనీలో క్రిమిసంహారక మందులు కొంటేనే యూరియా ఇస్తామని తెగేసి చెబుతున్నారు. సరే ఎరువుల యాజమాన్యం చెప్పినట్లే గడ్డి మందు క్రిమి సంహారక మందులు తీసుకుంటాం ఇవ్వండి అని అడిగితే మీరు కోరుకున్న గడ్డి మందులు మా దగ్గర లేవు మేము ఏది ఇస్తే అదే తీసుకోవాలని అడ్డదిడ్డంగా సమాధానం ఇస్తున్నారు. యూరియా బయట కొనాలంటే ఒక్కో బస్తాకు 100 రూపాయలు అదనంగా చెల్లించి తీసుకుపోవలసిన దుస్థితి ఏర్పడిందని మండలంలోని రైతులు వాపోతున్నారు . యూరియా కొంటే క్రిమిసింహారక మందులు తీసుకోవాలని జారీ చేసిన ఇలాంటి గ్రోమోర్ ఎరువుల కంపెనీ యాజమాన్యం పై జిల్లా అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై అగ్రికల్చర్ ఏవో కలిమున్నిస ను వివరణ కోరగా యూరియా కొంటే క్రిమిసింహరక మందులు తీసుకోవాలా అనే రూల్ ఏమి లేదు అది వాళ్ళ కంపెనీ సేల్స్ కొరకే వ్యాపారం పెంచుకోవడానికి అలా చేస్తుంటారు. అలా చెప్పిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఏవో కలిమున్నిస తెలిపారు.

## మహా రథోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

మనగళం, మంత్రాలయం : కర్నూలు జిల్లా మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్ర స్వామి 354 వ సప్తరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం నిర్వహించిన మహా రథోత్సవంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఫాల్కన్ వాహనం , డ్రోన్ కెమెరాలు, బాడీ ఒన్ కెమెరాలు, సిసి కెమెరాల వంటి తదితర భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పీఠాధిపతి తో జిల్లా ఎస్పీ మాట్లాడారు. జిల్లా ఎస్పీతో పాటు ఎమ్మిగనూరు డీఎస్పీ భార్గవి, స్పెషల్ బ్రాంచ్ సీఐ తేజమూర్తి , మంత్రాలయం సీఐ రామంజులు , స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వేణుగోపాల రాజు, మంత్రాలయం ఎస్సై శివాంజల్ జిల్లా ఎస్పీ వెంట ఉన్నారు.



## రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించండి



మనగళం, పాణ్యం : భూపనపాడు గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా సంబంధిత అధికారులకు సూచించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పాణ్యం మండలం, భూపనపాడు గ్రామంలో డ్రైనేజీ, సిమెంట్ రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ కాలువలు దెబ్బతిని మురికి నీరు అంతా రోడ్లపైకి వస్తుందని రోడ్లు పూర్తిగా మరమ్మతులకు గురయ్యాయని పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆ గ్రామ ప్రజలు అర్జీ సమర్పించడం జరిగిందన్నారు. దీంతో భూపానుపాడు గ్రామాన్ని సందర్శించడం జరిగిందని, ఈ గ్రామంలో డ్రైనేజీ కాలువలు, సిమెంట్ రోడ్లు నిర్మించి ప్రజలకు ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.

## సలకలకొండలో ప్రారంభమైన ధార్మిక కార్యక్రమాలు



మనగళం, ఆదోని : సనాతన భారతీయ ధర్మ ప్రచారంలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధార్మిక కార్యక్రమాలు ఆదోని మండలం, సలకలకొండ గ్రామంలోని శివాలయం నందు మంగళవారం ప్రారంభమయ్యాయి.మొదటి రోజుశ్రీమద్రామాయణంపై ధర్మ ప్రచారకులు సుంకయ్య స్వామి ఉపన్యాసించారు. శ్రీమద్రామాయణంలోని ఆదర్శాలు సకల మానవాళికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమాలు శనివారం వరకు ప్రతిరోజు ధార్మిక ప్రవచనము, స్థానిక భజన మండలిచే భజన



కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి తెలిపారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలు



మన గళం కోడుమూరు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 90వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రభుత్వ బాలుర కళాశాల హాస్టల్ నందు మరియు సీపీఐ కార్యాలయం నందు ఘనంగా %ఖుఅంట% జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.. %ూ×ూఖీ% జెండాల అవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి శ్రీరాములు గౌడ్, ఎస్ టి యు తిమ్మన్నలు జెండావిష్కరణ చేశారు.అనంతరం మాజీ నాయకులు దేవేంద్ర, బాలస్వామి,శేఖర్, ఉన్నికుమార్ కేకు కట్ చేసి విద్యార్థులకు తినిపించారు ఈ సందర్భంగా %ూుఖ% మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న, శ్రీరాములు గౌడ్ లు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం మా జన్మ హక్కును ఈ దేశాన్ని పాలిస్తున్నటువంటి బ్రిటిష్ తెల్ల దొరల తరిమి కొట్టడం కోసం పొత్తిలలోనే పిడికిలి బిగించి స్వాతంత్రం మా జన్మ హక్కు ఆవిర్భవించిన ఏకైక విద్యార్థి సంఘం అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ పని కొనియాడారు. 1936 ఆగస్టు 12 ఉత్తర్ ప్రదేశ్ రాజధాని లక్నో నగరంలో బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అవిశ్రాంతంగా పోరాటం నిర్వహించి నేటికి 90 సంవత్సరాలు కావస్తుందని విద్యార్థులు లోకానికి పిలుపునిచ్చారు.విద్యార్థుల హక్కులు కాలరాస్తున్న జీవోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల్లోకి విద్యార్థి నాయకులు రాజకీయ పార్టీలు అనుమతులేదని తీసుకువచ్చిన జీవోలు ఎవరికోసం ఎవరి లబ్ది కోసమని ప్రశ్నించారు. ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని కోరారు.దేశంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం విద్యను కాషాయకరణ చేయడానికి ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వారి చరిత్రను చెరిపివేసి దేశం కోసం బ్రిటిష్ వారికి తొత్తుగా పనిచేసిన వారి చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడాన్ని తప్పుపట్టారు ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చారని ఆ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తల్లికి వందనం పథకంలో చాలా శరతులు పెట్టి చాలామంది విద్యార్థులకు అందలేదని పేర్కొన్నారు. ప్రభుత్వ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు, విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించక పోవడం దారుణమని మండిపడ్డారు. యువగలం పాదయాత్రలో పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మన ప్రభుత్వ అధికారంలోకి వస్తే వైద్య విద్యను ప్రైవేటీకరణ చేయకుండా జీవో నెంబర్ 107 108 రద్దు చేస్తామని చిన హామీని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ వసతి గృహం కోసం ఏఐఎస్ఎఫ్ సమరశీల పోరాటాలు రాబోయే కాలంలో నిర్వహించేందుకు సిద్ధం కావాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు ఈ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శి వీరేంద్ర, అల్తాఫ్ బాషా మండల నాయకులు మునిస్వామి తరుణ్ సాయి తదితరులు పాల్గొన్నారు



## కోడుమూరులో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

మన గళం కోడుమూరు: కోడుమూరు మండల రెవిన్యూ ఆఫీసర్ బి నాగరాజు, కో లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న, డాక్టర్ మదన్ శేఖర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రామచంద్రుడు తో కలిసి జి వి ఆర్ బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుమూరులో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమములో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బెండజోల్ -400 %ఎస్త్ర% మాత్రలు పంపిణీ చేయడం జరిగినది.ఈ సందర్భంగా మండల రెవిన్యూ ఆఫీసర్ బి నాగరాజు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలకు నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండగల్ 400 ఎంజి మాత్రలు కోడుమూరు మండల పరిధిలోని అన్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో ఉన్న పిల్లలకు ఈ మాత్రలు పంపిణీ చేయడం చేయడం జరిగినది అని తెలిపారు.వైద్యాధికారి డాక్టర్ శ్రీమంత్ మాదన్న మాట్లాడుతూ నులిపురుగులు సోకిన పిల్లలు రక్తహీనత పోషకాల లోపం ఆకలి మందగించడం, నీరసం మరియు ఆందోళన కడుపునొప్పి వికారం వాంతులు విరోచనాలు ,బరువు తగ్గడం మొదలగు లక్షణాలు ఉంటాయని సంక్రమణం తగ్గించడానికి చేతి గోళ్లను చిన్నవిగా శుభ్రంగా ఉంచుకోవాలని ,ఎప్పుడు శుభ్రమైన నీటిని త్రాగ వలెనని ఆహారాన్ని ఎప్పుడు కప్పి ఉంచవలెనని ,కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడగవలెనని ,బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకూడదని ఎప్పుడు మరుగు దొడ్డిని మాత్రమే ఉపయోగించవలెనని ఏదైనా తినక ముందు మరియు తిన్న తర్వాత మరుగుదొడ్డి వాడిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా చేసు కోవలనని వివరించారు.ఈ కార్యక్రమంలో కో లో కేటేడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్వైజర్ కె.కమాల్ సాహెబ్ , ఉమాబాయి పాఠశాల ఉపాధ్యాయులు, ఆరోగ్య, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు



మా కలం.. మీ గళం..

మన గళం

దిన పత్రిక

జనరల్ న్యూస్

బుధవారం

13 - 08 - 2025




## శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారికి విశేష అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (12.08.2025) ఉదయం ఆలయప్రాంగణంలోని శ్రీసుబ్రహ్మణ్యస్వామి (కుమారస్వామి) వారికి విశేష పూజలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు కృత్తికానక్షత్రం, షష్ఠి తిథి రోజులలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారికి ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా (సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కుమారస్వామివారికి పూజలు జరపడం వలన లోకకల్యాణమే కాకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో ఆటుపోట్లు తొలగి ఆయా పనులు సక్రమంగా జరుగుతాయి. సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహంతో శత్రుబాధలు, గ్రహపీడలు, దృష్టి దోషాలు మొదలైనవి తొలగిపోతాయి. అలాగే సంతానం కోసం పూజించేవారికి తప్పక సంతానభాగ్యం లభిస్తుందని చెప్పబడుతోంది. ఈ అభిషేకానికి ముందుగా దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతివైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజ జరిపించబడింది. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యస్వామివారికి అభిషేకము, అర్చన తరువాత సుబ్రహ్మణ్యస్తోత్ర పారాయణలు చేయబడ్డాయి. సుబ్రహ్మణ్యస్వామి అభిషేకంలో స్వామివారికి పంచామృతాలైన పాలు, పెరుగు, తేనె, నెయ్యి, కొబ్బరి నీళ్ళు మరియు వివిధ పండ్ల రసాలతో అభిషేక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా వివిధ పండ్ల రసాలతో చేసే అభిషేకంతో ఎంతో ఫలితం ఉంటుందని ఆగమాలు చెబుతున్నాయి.

## సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (12.08.2025) శ్రీనృత్య గణపతి కూచిపూడి నాట్య అకాడమి, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో మూషికవాహన, భో... శంభో, తాండవ నృత్యం, అఖిలాండేశ్వరి, శంభో శివశంభో తదితర గీతాలకు ఆరాధ్య, హరిణి, సృజన, వైష్ణవి, ఉజ్వల తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన ? నిత్యకళారాధన కార్యక్రమాలు సంప్రదాయ ??? పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి.

# బయలు వీరభద్రస్వామికి ప్రదోషకాల అభిషేకం

మనగళం శ్రీశైలం : లోకకల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (12.08.2025) సాయంకాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేషపూజలను జరిపించనున్నది. ప్రతీ మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలువీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించబడుతున్నాయి. బయలువీరభద్రస్వామివారు శివభక్తగణాలకు అధిపతి. అదేవిధంగా శ్రీశైలక్షేత్రపాలకుడుగా క్షేత్రానికి ఆరుబయట ఉండి, ఎటువంటి ఆచ్ఛాదన, ఆలయం లేకుండగా బయలుగా దర్శనమిస్తాడు కనుక ఆయనకు బయలువీరభద్రస్వామి అని పేరు వచ్చింది. ప్రసన్నవదనంతో కిరీట మకుటాన్ని కలిగి దశభుజుడైన స్వామివారు పది చేతులలో వివిధ ఆయుధాలతో దర్శనమిస్తాడు. స్వామివారికి క్రిందివైపున కుడివైపు దక్షుడు, ఎడమవైపు భద్రకాళి దర్శనమిస్తారు. ఈ స్వామిని దర్శించినంత మాత్రానే ఎంతటి క్లిష్ట సమస్యలైనా తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు చేకూరుతాయని ప్రసిద్ధి. ముఖ్యంగా ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు చాలా విశేషస్థానం ఉంది. క్షేత్ర పాలకుడికి పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయం, బాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజులలో చేసే వీరభద్రపూజ అనేక ఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోషాలు, దుష్టగ్రహపీడలు



తొలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభఫలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృతాలతోనూ, బిల్వోదకం, కుంకుమోదకం, హరిద్రోదకం, భస్మోదకం, గంధోదకం, పుష్పోదకం, శుద్ధజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.

## నందీశ్వరస్వామికి విశేషపూజ



మనగళం శ్రీశైలం : లోక కల్యాణం కోసం దేవస్థానం ఈ రోజు (12.08.2025) ఆలయప్రాంగణంలోని నందీశ్వర స్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషార్చనలను నిర్వహించనున్నది. ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది.. ప్రదోషకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరుగుతోంది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని, జనులకు ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాలమరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, జనులందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండితులు సంకల్పాన్ని చెప్పడం జరుగుతుంది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకుమహాగణపతిపూజను జరిపించబడుతుంది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, ఫలోదకాలతో హరిద్రోదకం, కుంకుమోదకం, గంధోదకం, భస్మోదకం, రుద్రాక్షోదకం, బిల్వోదకం, పుష్పోదకం, సువర్ణోదకం మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహిస్తారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించబడుతుంది. వృషభసూక్తం మొదలైన వేదమంత్రాలతో శాస్త్రోక్తంగా ఈ విశేషాభిషేకాన్ని చేయడం జరుగుతుంది. తరువాత నందీశ్వరస్వామివారికి నూతనవస్త్ర సమర్పణ, విశేషపుష్పార్చనలను చేస్తారు. అనంతరం నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరుగుతుంది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడుతుంది.

# కోడుమూరు పట్టణంలో తిరంగా ర్యాలీ

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో మంగళవారం రోజు బీజేపీ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు శ్రీ పరిగెల మురళీకృష్ణ గారి నాయకత్వంలో హర్ ఘర్ పర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది ఈ శోభాయాత్రలో ప్రతి ఒక్కరూ జాతీయ జెండా పట్టుకుని దేశభక్తితో ముందుకు నడిచారు. కార్యక్రమంలో కర్నూలు జిల్లా బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు



# ఐసీసీ టోర్నీ సెప్టెంబర్ 30న ప్రారంభం కానున్న టోర్నీ




మన గళం, ఈసారి భారత్ ఓ విశేషమైన క్రీడా వేడుకకు వేదిక కానుంది. మహిళల వన్డే క్రికెట్ ప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. ఇంకా 50 రోజుల్లో ఈ మెగా టోర్నమెంట్ ప్రారంభం కానుంది. క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.మహిళల వన్డే ప్రపంచకప్ టోర్నీ నేపథ్యంలో, ముంబైలో ట్రోఫీ ఆవిష్కరణ వేడుక జరిగింది. ఈ వేడుకకు క్రికెట్ దిగ్గజాలు హాజరయ్యారు.ఐసీసీ ఛైర్మన్ జై షా, ఐసీసీ సీఈఓ సంజోగ్ గుప్తా హాజరయ్యారు. అలాగే యువరాజ్ సింగ్, మిథాలీ రాజ్ వంటి భారత దిగ్గజాలు సందడి చేశారు.ప్రస్తుతం టీమిండియా మహిళల క్రికెట్ స్టార్‌లు హర్మన్ ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, జెమీమా రోడ్రిగ్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ట్రోఫీ ఆవిష్కరణతో ప్రపంచకప్ జోష్ స్టార్ట్ అయ్యింది. ఈ మెగా టోర్నీ సెప్టెంబర్ 30న ప్రారంభం కానుంది. భారత్ మొత్తం మహిళల క్రికెట్ రసికులతో నిండిపోనుంది. పలు నగరాల్లో మ్యాచ్‌లు జరగనున్నాయి.ఈసారి ప్రపంచంలోని టాప్ 8 జట్లు తలపడనున్నాయి. ప్రపంచకప్ విజేతగా అవతరించేందుకు దేశాలు పోటీ పడతాయి. భారత్‌లో చివరిసారి మహిళల ఐసీసీ టోర్నీ 2016లో జరిగింది. అప్పట్లో మహిళల టీ20 ప్రపంచకప్‌కు భారత్ ఆతిథ్యం ఇచ్చింది.అయితే ఆ తర్వాత పెద్ద టోర్నీకి భారత్‌లో చోటుండలేదు. ఇప్పుడు వన్డే ప్రపంచకప్‌ను ఆతిథ్యం ఇవ్వడం దేశానికి గౌరవకరం.భారత జట్టు ప్రస్తుతం శక్తివంతంగా మారింది. హర్మన్ ప్రీత్, స్మృతి మంధాన, షఫాలి వర్మ లాంటి స్టార్ బ్యాటర్లు ఉన్నారు.ఇటీవల టీమిండియా మంచి ఫార్మ్‌లో ఉంది. ఈసారి టోర్నీ భారత్‌లోనే కావడంతో జట్టుపై ఆశలు ఎక్కువ.జట్టు స్వదేశంలో ఆడటం వల్ల మెరుగైన ప్రదర్శన చేయవచ్చు. అభిమానుల ఆశీర్వాదంతో టైటిల్ గెలవాలన్న ఉత్సాహం ఉందంటున్నారు క్రికెటర్లు. ఈ టోర్నమెంట్ కేవలం ఆటకు కాదు, మహిళల క్రీడాభివృద్ధికి పెద్ద అడుగు. యువతికి స్ఫూర్తిగా నిలిచే ఈ కప్ ప్రతిష్టాత్మకంగా మారనుంది.భారత యువ క్రికెటర్లు ప్రపంచ మట్టిలో తమ ప్రతిభను చూపే అవకాశం పొందనున్నారు. దేశంలో మహిళల క్రికెట్‌ను మరింత బలపరిచే చాన్స్ ఇది.ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ 2025 ఇప్పుడు అతి సమీపంలో ఉంది. భారత్ ఆతిథ్యంతో ఈ టోర్నీ మరింత ప్రత్యేకంగా మారింది.వేదికలు సిద్ధమవుతున్నాయి. జట్లు ప్రాక్టీస్‌లో నిమగ్నమవుతున్నాయి. అభిమానుల ఆదరణతో ఈ టోర్నీ ఒక పెద్ద ఉత్సవంలా మారనుంది.ఈసారి మన అమ్మాయిలు చరిత్ర సృష్టించాలనే అంచనాలు ఉన్నాయి!

## క్రిస్టల్ ప్యాలెస్ ఉత్కంఠ విజయం



మన గళం, : మ్యాచ్ ఉత్కంఠభరిత ప్రారంభంవెంబ్లీ స్టేడియంలో ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో రెండు జట్లు దూకుడుగా ఆరంభించాయి. లివర్‌పూల్ తరఫున హ్యూగో ఎకిటికే మరియు ఫ్లోరియన్ విర్ట్జ్ తొలి అర్ధభాగంలో గోల్ చేసి జట్టుకు ఆధిక్యం ఇచ్చారు. వర్జిల్ వాన్ డిజ్క్ చేసిన ఫౌల్ కారణంగా మాటేటా పెనాల్టీ గోల్ సాధించి స్కోరును సమం చేశాడు. అయితే వెంటనే ఫ్రింపాంగ్ లివర్‌పూల్‌కు మరోసారి ఆధిక్యం అందించాడు. రెండవ అర్ధభాగంలో సర్ గోల్ చేయడంతో క్రిస్టల్ ప్యాలెస్ మ్యాచ్‌ను మళ్లీ సమం చేసింది. ఇరు జట్లు గెలుపు కోసం పోరాడినా, నిర్ణయం షూటౌట్‌లోకి వెళ్లింది. పెనాల్టీలలో డీన్ హెండర్సన్ అద్భుతంగా ఆడి 3–2 తేడాతో క్రిస్టల్ ప్యాలెస్‌కు కమ్యూనిటీ షీల్డ్‌ను అందించాడు. త్వరలోనే, వర్జిల్ వాన్ డిజ్క్ ఫౌల్ తర్వాత మాటేటా స్కోరును సమం చేశాడు. కానీ ఫ్రింపాంగ్ తొలి అర్ధభాగంలో లివర్‌పూల్‌కు మళ్లీ ఆధిక్యాన్ని అందించాడు. రెండవ అర్ధభాగంలో, క్రిస్టల్ ప్యాలెస్ సర్ ద్వారా ఆలస్యంగా ఈక్వలైజర్‌ను సాధించగలిగింది. షూటౌట్‌లో, ప్యాలెస్ విజయానికి పరుగెత్తడంతో డీన్ హెండర్సన్ ఆధిపత్యం చెలాయించాడు.


Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310